
# మాజీ సీఎం జగన్‌ను కలిసిన బుర్రా





**కందుకూరు పెన్ పవర్, జూలై 31**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం తాడేపల్లి జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బుర్రా వెంట కందుకూరు నుంచి పలువురు నాయకులు కూడా వెళ్లారు. అంతకుముందు వైకాపా నాయకులు వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్, నందిగం సురేష్, సుధాకర్ తదితరులతో కలిసి జగన్మోహన్ రెడ్డిని కలిశారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

# అడిగేది ఎవరు.. అడ్డుకునేది ఎవరు..?

**మామూళ్ల మత్తులో అధికారులు**

**పైసలు ఇస్తే పని కానిస్తాం అంటున్న ఇసుకాసురులు**

**పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక తరలిస్తున్న ఇసుక మాఫియా**

**పాలూరు- దొండపాడు సమీపంలో ఇసుక డంపులు**









**కందుకూరు పెన్ పవర్, జూలై 31**

ఇసుక అక్రమ రవాణా తారా స్థాయికి చేరింది. లింగసముద్రం, గుడ్లూరు, కందుకూరు మండలాలలోని పలు వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుకాసురులు ప్రస్తుతం నిర్భయంగా పట్టపగలే ట్రాక్టర్ పై పట్టలు కప్పి రవాణా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దేనికి తోడు అధికారులకు ఆమ్యామ్యాలు ఇస్తు ఉండడంతో ఇసుకాసురుల పని మూడు టిప్పర్లు ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా వ్యాపారం దర్జాగా జరిగిపోతుంది.రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ, పోలీసుల నిఘా కొరవడిందని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వాగుల నుండి తీసిన ఇసుకను ఫిల్టర్ పద్ధతిలో ఇసుకను వేరు చేసి తడి ఇసుకనే అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. కానీ ఇక్కడ ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇసుక కాదు దువ్వ అని సర్టిఫికేట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. రోజుకు కనీసం 20 ట్రాక్టర్ల పైనే తరలిస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై బల ప్రయోగానికి వెనుకాడటం లేదని తెలుస్తుంది. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేయడం చట్ట విరుద్ధం అని తెలిసిన ఇసుకాసురులు మాత్రం ఇవేవీ తమకు పట్టవు అన్నట్టుగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రభుత్వ సంబంధిత అభివృద్ధి పనుల పైన సీసీ రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు తదితర ప్రభుత్వ పనులకు వాగు నుంచి ఇసుకను తరలించేందుకు వీలుగా కల్పించిన వెసులుబాటును కొందరు దుర్వినియోగం చేస్తు పలుచోట్ల పార్టీలకు అతీతంగా అందరూ అదే పని చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు ముందే ఇసుక ట్రాక్టర్లు వెళ్లడం కనీసం వారు కారు కూడా దిగకుండా సినిమా చూస్తున్నట్టు చూడటం వాట్సఅప్ గ్రూపుల్లో వీడియో వైరల్ గా మారింది. పలుచోట్ల అధికారులతో మేము మాట్లాడుకున్నాం మాకు ఇబ్బంది లేదు అంటూ పట్టపగలే ఇసుక అక్రమ రవాణా బరితెగించి మరి తోలుతున్నారు. కందుకూరు మండలంలోని పాలూరు దొండపాడు గ్రామాల సమీపంలో మామిడి తోపుల్లో సైతం ఇసుకను డంపు చేసి ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఆ ఇసుకను కందుకూరు పట్టణానికి తరలిస్తున్నారని చెబుతున్నారు. లింగసముద్రం, గుడ్లూరు మండలాల్లో అయితే రాత్రి వేళల్లో భారీగా ఇసుకను దర్జాగా తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మమ్మల్ని ఆపేదెవరు అడ్డుకునేది ఎవరు అడిగేది ఎవరు అనే విధంగా ఇసుక మాఫియా రాత్రి వేళల్లో విచ్చలవిడిగా యదేచ్ఛగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎవరూ కన్నెత్తి చూడకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.

జకొరవడిన అధికారుల పర్యవేక్షణజ.... నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా పై అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇసుకసురులు రెచ్చిపోయి అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుకసురులపై ఉక్కు పాదం మోపి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలుజ....జఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లుజ..... మీ కళ్ళముందే ఇసుక ట్రాక్టర్ వెళ్తుంటే ఎందుకు ఆపలేదని పెన్ పవర్ ప్రతినిధి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లును అడగ్గా అది కేవలం దువ్వ మాత్రమే ఇసుక కాదని అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. దువ్వ, గ్రావెల్ ను ఆపే అధికారం మాకు లేదని అది కేవలం రెవిన్యూ వారు చూసుకుంటారని తెలిపారు. ఇసుక మాఫియా వద్ద నుంచి మీకు మామూలు అందుతున్నాయని విమర్శలు ఉన్నాయని అడగ్గా అది కేవలం ప్రచారం మాత్రమేనని అలాంటిదేమీ లేదని అన్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ నెలలో ఇప్పటికే 13 కేసులు నమోదు చేశామని తెలిపారు. పోలీసుల సహాయం తీసుకుని అయినా సరే ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని వెంకటేశ్వర్లు పెన్ పవర్ తో తెలిపారు.



# పెన్ పవర్ కథనానికి స్పందన

## విద్యుత్ స్తంభం మార్చిన అధికారులు.

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 31**

మండల కేంద్రమైన గుడ్లూరు గ్రంధాలయం సమీపంలో ఎస్.సీ హాస్టల్ వద్ద విరిగి పడటానికి సిద్ధంగా ఉండి ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభం కొన్ని రోజులుగా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. దీనిపై పెన్ పవర్ రెండు రోజుల క్రితం ప్రజలను భయపెడుతున్న విద్యుత్ స్తంభం పేరుతో కథనం రాయగా , విద్యుత్ అధికారులు, పంచాయితీ అధికారులు స్పందించి బుధవారం నూతన విద్యుత్ స్తంభాన్ని అమర్చారు. విరిగిన స్తంభం వలన సమీపంలో ఉన్న ఎస్.సీ హాస్టల్, గ్రంధాలయం, మిట్టపాలెం పాటశాలల విద్యార్థులకు ప్రమాదం పొంచిఉన్నదని గమనించి పిల్లల తల్లిదండ్రులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. దీనితో ఈ విషయాన్ని పెన్ పవర్ దినపత్రిక ప్రచురించింది. దీనితో అధికారులు స్పందించి , ఆ ప్రాంతంలో విద్యుత్, పంచాయతీ అధికారులు హుటాహుటిన నూతన స్తంభాన్ని అమర్చి విరిగిన విద్యుత్ స్తంభం సమస్యకు పరిష్కారం చూపారు.

PRESS పెన్ పవర్ ఎఫెక్ట్ AP&TS

## గంజాయి రవాణా

# ముఠా అరెస్ట్

**40 కిలోల గంజాయి, రెండు వాహనాల స్వాధీనం**

**సింగరాయకొండ, పెన్ పవర్ జులై 31:**

ప్రభుత్వం గంజాయి చెలామణి, సాగు నిరోధానికి చర్యలు చేపడుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం యదేచ్ఛగా పెడ్లర్ లు, చిన్న చిన్న చెలామణి దారులు పెట్రేగి పోతున్నారు. విశాఖ పట్నం ప్రాంతం నుండి గంజాయి సాగుదారులు పెద్ద ఎత్తున ఒంగోలు, నెల్లూరు, చెన్నై ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణా చేసే ముఠా సమాచారం తో ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణ లో ఒంగోలు డి ఎస్పీ ఎం కిషోర్ బాబు, సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై తుళ్లూరు శ్రీ రాంలు ప్రత్యేక నిఘా పెట్టారు. సింగరాయకొండ సమీపం లోని (ఎన్ హెచ్ 16) పోలేరమ్మ గుడి వద్ద గంజాయి చెలామణి చేసే ముఠా సమాచారం తో పోలీస్ సిబ్బంది దాడి చేసి యెనిమిది మంది ముఠా సభ్యులతో పాటు వారి వద్ద నుండి 40 కిలోల గంజాయి రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు ఒంగోలు డి ఎస్పీ కిషోర్ బాబు మీడియాకి వివరించారు. ఈ సందర్భంగా డి ఎస్పీ కిషోర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేకించి గంజాయి చెలామణి పై దృష్టి పెట్టాలని ఆదేశించడం తో తీర ప్రాంతం, రైల్వే కూడలి గ్రామం సింగరాయకొండ కేంద్రముగా పెట్టిన నిఘాలో విశాఖ పట్నం నుండి సింగరాయకొండ ప్రాంతం కేంద్రంగా గంజాయి చెలామణి సమాచారం తమ సిబ్బంది రాబట్టారని వివరించారు.దానితో రంగంలో దిగిన సింగరాయకొండ పోలీస్ లు రెండు బృందాలుగా గంజాయి చెలామణి రవాణా చేసే ముఠాని అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిల విచారించగా గంజాయి చెలామణి రాకెట్ గుట్టురట్టు అయిందని ఆయన పేర్కొన్నారు.ముద్దాయిలుకోల వినోద్ కుమార్, గోగుల రాజశేఖర్,అర్జున్ జెమిని, షేక్ అజారుద్దీన్, షేక్ అబ్దుల్ సమీర్, మూరం వంశి,గోపిరెడ్డి మహేష్,మాచునూరి మదన్ లను అదుపు లోకి తీసుకుని విచారించగా గంజాయి రాకెట్ గుట్టు బయట పడిందని చెప్పారు. వినోద్ కుమార్, రాజశేఖర్,జెమిని లు వైజాగ్ కి చెందిన దినేష్ వద్ద గంజాయిని తక్కువ ధరకి కొనుగోలుచేసి నె ల్లూరు, ఒంగోలు, చెన్నై ప్రాంతాల లో చెలామణి చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారని డి ఎస్పీ తెలిపారు. వీరు ఒంగోలు కి చెందిన షేక్ అజారుద్దీన్, అబ్దుల్ సమీర్ లకు 20 కిలోల గంజాయి ని చెలామణి చేస్తున్నారని, వంశి,మహేష్,మదన్ లకు 20 కిలోలు గంజాయి అందజేశారు. ఒంగోలు ప్రాంతం లో నిఘా ఉండడం,తనిఖీల కారణంగా వారు ఒక వాహనం లో 40 కిలోల గంజాయిని తీసుకుని ఎన్ హెచ్ 16 లోని సింగరాయకొండ పోలేరమ్మ గుడి ప్రాంతం లో చేతులు మారుతుండగా సింగరాయకొండ పోలీస్ లు చాకచక్యంగా పట్టుకుని గంజాయి చెలామణి ముఠాని అదుపులోకి తీసుకున్నారని డి ఎస్పీ వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి చెలామణి ని అణచివేసే క్రమంలో సింగరాయకొండ పోలీస్ లు కనపరిచిన చొరవ చకచక్యానికి జిల్లా ఎస్పీ దామోదర్, డి ఎస్పీ కిషోర్ బాబు అభినందించారు. గంజాయి చెలామణి ముఠా ఆట కట్టించండం లో చొరవ చూపిన సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై తుళ్లూరు శ్రీ రాం, ఎ ఎస్ ఐ శేషారెడ్డి,హెచ్ సి శ్రీమన్నారాయణ( శి వ),తిరుపతి స్వామి,విజయ్, శ్రీనివాసరావు,శ్యాం సుందర్,సుమన్,బాల రాజు లను జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.



# రాజకీయ బదిలీలతో ప్రయోజనం ఎవరికి....

**ప్రభుత్వాలు మారినప్పుడెల్లా అధికారులకు తప్పని బదిలీ.**

**రెవిన్యూ, పోలీసు శాఖలే' కీ'లకం.**

**అనుకూలమైతే ఓకే... -లేకుంటే బదిలీ వేటు..**

**అధికారులతో రాజకీయ బంతాట...**

**వై. పాలెంలో జోరుగా చర్చలు.**



(పెన్ పవర్ ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం జులై 31,)

అధికారులు మారినప్పుడల్లా అధికారులు తప్పనిసరి గా బ(ది)లీ అవుతున్నారు. అప్పటివరకు ఒక ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేసిన అధికారులు సడన్ గా ప్రభుత్వం మారితే తప్పనిసరిగా ఇతర ప్రాంతాలకు బదిలీ కావాల్సిన పరిస్థితి... దీంతో చేసేదేమీ లేక అధికారులు బదిలీ అయిన ప్రాంతానికి వెళ్ళిపోతున్నారు. ఉన్నట్టుండి ప్రభుత్వం మారినప్పుడు ఇతర ప్రాంతానికి వెళ్లాలంటే అక్కడి ప్రజా ప్రతినిధుల ఆశీర్వాదం సిఫారసు లేక తప్పనిసరి. ఇలా అధికారులతో ఐదేళ్లకోమారు ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారితో బంతాట ఆడుకుంటున్న విచిత్ర పరిస్థితి. అధికారులకు మాత్రం ఈ విషయాలన్నీఎవరికీ చెప్పుకోలేని దీన పరిస్థితి. నచ్చిన ప్రాంతంలో పోస్టింగ్ దక్కించుకోవాలంటే లక్షలు వెచ్చించడంతోపాటుగా లెక్కలేనని సార్లు అధికార పార్టీనేతల చుట్టూ ప్రదక్షిణలుచేయాల్సి ఉంది. ప్రధానంగా జిల్లాలోని మారుమూల ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి గత నాలుగు పర్యాయాలనుండి నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు. గత ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓటమిపాలైన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. అయినా ప్రభుత్వం ఓటమి ప్రభుత్వం అధికారం దక్కించుకోవడంతో ప్రస్తుతం అన్ని పనులు బదిలీలు శాఖలపై సమీక్షలు అన్ని రకాల ప్రభుత్వ కార్యకలాపాలు టిడిపి ఇన్చార్జి ఎరీక్షణ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లోని అధికారులు బదిలీలను షురూ చేస్తూ ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో బదిలీల ప్రక్రియ గంటకు గంటకు ఉపందుకుంటుంది. మొదటిసారి పోలీసు రెవెన్యూ శాఖలను పూర్తిగా ప్రక్షాళన చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది .ఇప్పటివరకు ఉన్న అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేసిన చోట తక్షణమే రిపోర్టు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నేడో రేపో తాసిల్దార్లకు పోస్టింగులు కేటాయించనుండడంతో ఆ అధికారులు కూటమి నాయకుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. నచ్చిన చోట పోస్టులు దక్కించుకోవడం కోసం తహ తహలాడుతున్నారు. దీనికోసం రాష్ట్రస్థాయి నేతలతోనూ సిఫార్సు లేఖలు తెప్పించుకొని మరీ నచ్చిన ప్రాంతంలో పోస్టింగ్ ల కోసం నిరీక్షిస్తున్న పరిస్థితి. ఇదంతా ఒక ఎత్తు అయితే రాజకీయ నేపథ్యం లేని అధికారులు ఉన్న చోట పరిస్థితి విచిత్రంగా మారింది. ఇప్పటివరకు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా వారితో సమన్వయం చేసుకుంటూ కొందరు అధికారులు పనిచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఆ అధికారులపై కన్నేసిన కూటమి నాయకులు వైసీపీతో సమన్వయం చేసుకున్న అధికారులపై కక్ష కట్టేందుకు సిద్ధమై వారు కోరుకున్న ప్రాంతాల్లో బదిలీలకు అవకాశం ఇవ్వకుండా ఎక్కడో ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ వారితో బంతాట ఆడుకుంటున్నారని ఆయా శాఖల్లోని పలువురు కిందిస్థాయి ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు. రాజకీయ నాయకులు తమతో పనులు చేయించుకుని, ప్రస్తుతం సమయం వచ్చింది కదా అని తమను రాజకీయంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని వారు అంతర్ మధనం చెందుతున్నారని తెలుస్తోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తాము చేయాల్సిన విధులను నిర్వహిస్తామే తప్ప వేరే ఉద్దేశం తమకు అంటించవద్దని వారు వేడుకోవాల్సిన దీనస్థితి వారిది. దీంతో చేసేదేమి లేక కొందరు ఉద్యోగులు అయితే ఏకంగా తమకు తెలిసిన వారిద్వారా రాజకీయ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తహసిల్దార్ పోస్టు నియామకం కోసం అయితే భారీగా డిమాండ్ ఏర్పడ్డట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా అధికారుల బదిలీలతో సామాన్య ప్రజలకు ఏం ప్రయోజనం చేకూరుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అధికారులు మారితే, ప్రభుత్వాలు మారితే తమ బ్రతుకులు మారుతాయా అంటూ వారు నిట్టూర్పు విడుస్తున్నారు. రాజకీయాలతో పేద వర్గాలు మాత్రం ఇటు అధికారులు, ప్రభుత్వాలు తమతో ఆడుకుంటున్నాయే తప్ప తమ గురించి ఆలోచించడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికే ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా నేటి వరకు ప్రభుత్వ కార్యకలాపాలు ఏవి ఒక్కటంటే ఒక్కటి కూడా జరిగిన దాఖలాలు లేవు. నిన్న, మొన్నటి వరకు ఎన్నికల కోడ్ కారణంగా నూతన ప్రభుత్వ ఏర్పాటు కారణంగా ప్రదాన ప్రభుత్వ కార్యాలయాలే తెరుచుకోలేదు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తికావస్తున్నా ఇంతవరకు ఎలాంటి పనులు కార్యాలయాల్లో కొనసాగకపోవడంపై సామాన్యులు ,రైతులు గగ్గోలు పెడుతున్నారు .నిత్యం కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతూ అధికారులు రాలేదనే సమాధానంతో ఇంటికి బయలుదేరి వెళుతున్న పరిస్థితి. కనీసం కళాశాలలకు పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు సైతం కుల ఆదాయ వివిధ ధృవీకరణ పత్రల కోసం కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. పరిపాలన పట్టాలెక్కకపోవడంతో సామాన్య జనానికి దిక్కుతోచని స్థితి. ఇటు రైతులకు అయితే వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు రుణాల కోసం అవసరమైన పత్రాలు కోసం నిత్యం తహసిల్దార్ కార్యాలయాల్లో తిష్ట వేసుకొని కూర్చుంటున్న పరిస్థితి. అయినా ప్రయోజనం లేకపోవడంతో సామాన్య జనం ప్రస్తుత రాజకీయాలు జరుగుతున్న బదిలీలపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం స్పందించి పరిపాలన గాడిలో పెట్టించి , సుపరిపాలన అందించేందుకు తగు చర్యలు తీసుకొని బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులను రాజకీయాలకతీతంగా నియమించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం

# అమ్మ పాలే అమృతం

## నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు
## బిడ్డకు పాలిస్తే అమ్మకు ఆరోగ్యం
## రోగనిరోధకశక్తి పెరుగుదల
## శిశువులకు శ్రేయస్కరం





**కందుకూరు పెన్ పవర్, జూలై 31**

అమ్మ అనే పదంలోనే ఆప్యాయత..అనురాగం.. మురిపెం మిళితమై ఉంటుంది. తల్లిపాలతోనే బిడ్డకు తొలి టీకా అందుతుంది. శారీరక ఎదుగుదలకు దోహద పడుతుంది. నవజాత శిశువుకు బలం చేకూరుస్తుంది. అయితే కొందరు పిల్లలకు ముర్రు పాలు పట్టేందుకు అయిష్టత చూపుతున్నారు. దీంతో చిన్నారులు అనారోగ్యం బారిన పడుతున్నారు. పౌష్టిహారలోపంతో ఇబ్బందిపడు తున్నారు. భవిష్యత్లో మరిన్ని వ్యాధులు సోకే ప్రమాదంలోకి నెట్టబడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏటా తల్లిపాల వారో త్సవాలు నిర్వహిస్తోంది. అమ్మపాల విశిష్టతపై మహిళలకు అవగాహన కల్పిస్తోంది.

**పుట్టిన ప్రతి బిడ్డ మొదటి ఆహారం- అమ్మ పాలు**

నవజాత శిశువులకు బలం తల్లిపాలేనని నూరు శాతం పోషక విలువలున్న తల్లి పాలు శిశువు ఆరో గ్యంగా ఎదగడంలో, ఆయుష్షు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడిస్తున్నారు. అందుకే తల్లి పాల ఆవశ్యకతను వివరిస్తూ ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నారని వివరిస్తున్నారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీడీపీఓ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల ఆవశ్యకతను సిబ్బంది వివరిస్తారని వెల్లడించారు.ఆరు నెలల పాటు తల్లిపాలే ఆహారం బిడ్డ పుట్టిన వెంటనే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలి. ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే ఆహారంగా ఇస్తే బిడ్డకు తేలికగా జీర్ణమవుతుంది. శ్వాసకోశ, అలర్జీ. ఆస్తమా, చర్మ వ్యాధుల నుంచి పిల్లలను రక్షిస్తాయి. బిడ్డ మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. రోజులో బిడ్డకు 8–10 సార్లు పాలు ఇవ్వాలి. ఆరు మాసాల తర్వాత నుంచి బిడ్డకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా పాలు పట్టాలి. కాన్పు అయిన మొదటి కొద్ది రోజులపాటు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయి. వీటినే ముర్రు పాలు అంటారు. ఇందులో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలో రోగా లను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఉంటుంది. అలాగే విటమిన్ ఏ,బీలతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుంది. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారు. కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుంచి తల్లిపాలే కాపాడతాయి.

**ప్రయోజనాలెన్నో...**

తల్లి పాలలో ప్రొటీన్లు లాక్టోఫెరిన్, కోలోస్ట్రమ్, కొన్ని కీలకమైన హార్మోన్లు, రోగ నిరోధక బ్యాక్టీ రియా ఉంటాయి.

తల్లిపాలు తాగే పిల్లలు ఎక్కువగా బలంగా ఉంటారు. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. తెలివి తేటలు అధికంగా ఉంటాయి. డబ్బా పాలు తాగే పిల్లలకంటే చురుగ్గా ఉంటారు.

బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెనవేసుకుంటుంది.

తల్లిపాలు తేలికగా జీర్ణమవుతాయి. ఎలాంటి క్రిములు లేకుండా ఉంటాయి. బిడ్డ దవడలు బాగా బలపడతాయి.

పాలిచ్చే తల్లులకు నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మళ్లీ గర్భం రాకుండా గర్భనిరోధకంగా కూడా పనిచేస్తుంది. తల్లులకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు రావు.

## శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పర్యవేక్షణ జాతీయ పతాక ఐకాన్ పనులను





**కావలి పెన్ పవర్ జూలై 31**

కావలి పట్టణంలో స్థానిక ఏం బేకరీ సెంటర్లో అన్న క్యాంటీన్ ఎదురుగా జాతీయ పతాకం 100 అడుగులకు సంబంధించిన పనులను బుధవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పర్యవేక్షించారు కావలి పట్టడానికి ఒక ఐకాన్ ఉండేలా శాసనసభ్యులు తన సొంత నిధులతో స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.కావలి నియోజకవర్గానికి కాకుండా జిల్లాలోనే ఈ నూరు అడుగుల జాతీయ పతాకం ఐకాన్ఒక గుర్తింపు గా ఉండే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, కావలి పట్టణంలో ఈ నిర్మాణా0 ఆగస్టు 14 లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తనయ సంహితరెడ్డి డిజైన్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, లీగల్ సెలక్షన్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మానం



**దొనకొండ,పెన్ పవర్ జూలై 31**

నల్లబోతుల వారి పాలెం లో రెంటచింతల రామ విశ్వనాథం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పనిచేస్తూ ఈరోజు పదవీ విరమణ సందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది సన్మానించారు. వివరాల్లోనికి వెళ్ళగా దొనకొండ మండలం నల్లబోతుల వారి పాలెం లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా రెంటచింతల రామవిశ్వానాదం పనిచేస్తూ 36 సంవత్సరములు సర్వీసులో ఎటువంటి రిమార్కు లేకుండా అధికారులతో తమ సేవలు కొనసాగిస్తూ అందరి మన్నలను పొందిన రెంటచింతల రామ విశ్వనాథం ని శాలువాలు కప్పి అధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో నమ్మకమైన వ్యక్తిగా ఉంటూ బ్రాంచ్ పోస్మాస్టర్ గా అందరితో ప్రజల మన్నలను పొందిన విశ్వనాథం ని సిబ్బంది అధికారులు ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.పలువురు ప్రజలు ఆయన చేసిన కార్యక్రమాల్ని పొగుడుతూ భవిష్యత్లో ఇటువంటి వ్యక్తిని పదవీ విరమణ చేయటం చాలా బాధాకరమంటూ పదవిలో ఉన్నప్పుడు పదవి విరమణ జరగాల్సిందే కాబట్టి ఆయనతో మెలిగిన సన్నివేశాలను చెప్పు కొన్నారు. వచ్చిన సిబ్బంది మరియు ప్రజలకు పదవీ విరమణ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ పీ ఓ మహమ్మద్ అలీ, రామకృష్ణ మెయిల్ ఓవర్సీస్, ఎస్ పి ఎం ఆర్షద్, పోస్ట్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ , మస్తాన్ డాక్ సేవక్ పోస్టల్ శాఖ అధికారులు సిబ్బంది పలువురు ప్రజలు కలసి పాల్గొని సన్మానించారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన ధ్యేయం

### ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ రాజేంద్రన్ స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ జూలై 31**

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ బ్యాంకు ప్రధాన ధ్యేయమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ పి రాజేంద్రన్ చెప్పారు బుధవారం నాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పొదిలి శాఖను పట్టణంలోని జూనియర్ కళాశాల రోడ్డులో గల వేరొక భవనంలోకి మార్చడం జరిగింది భవన ప్రవేశ కార్యక్రమాన్ని బ్యాంకు మేనేజర్ జె సునీల్ గుప్తా అధ్యక్షతన నిర్వహించారు భవన ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ రాజేంద్రన్ మాట్లాడుతూ తమ బ్యాంకు ఖాతాదారుల శ్రేయస్సు కోసం కూడా తాము అవసరమైన పథకాలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు ఆయా ఆయా పథకాలను ఖాతాదారులు సద్వినియోగపరుచుకొని తద్వారా ఆర్థికంగా తమ కుటుంబాలకు ఆసరాగా ఉండాలని రాజేంద్రన్ ఖాతాదారులను కోరారు అలాగే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పొదిలి శాఖకు చెందిన విశిష్ట ఖాతాదారులతో జనరల్ మేనేజర్ రాజేంద్రన్ సమావేశం జరిపి, వారిని శాలువల తో సత్కరించి, పుష్పగుచ్చాలు, మెమెంటోలు అందజేశారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనరల్ మేనేజర్ రాజేంద్రన్, రీజినల్ మేనేజర్ ఎం రఘురాం లను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పొదిలి శాఖకు చెందిన సిబ్బంది శాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డికి నంది అవార్డు ప్రధానం



**కావలి పెన్ పవర్ జూలై 31**

కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచి కావలి అభివృద్ధికి తోడ్పడడం జరిగింది. కావలి నియోజకవర్గంలో తన సొంత నిధులతో తన తండ్రి జ్ఞాపకార్థంగా ఒంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి రాజకీయంగా ఇటు సామాజికంగా తను 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ లో తనకంటూ ఒక ప్రత్యేక సంపాదించుకున్న వ్యక్తి పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల అభిమానాన్ని పొందిన వ్యక్తి మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్న తనకంటూ ఒక వర్గాన్ని నిలబెట్టుకున్నారు. ఏ పార్టీలో ఉన్న నిజాయితీ నిబద్ధతతో పనిచేసే వారు. ఈ విషయాలన్నీ గమనించిన ఒక ప్రవేట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రీస్తులో సంపూర్ణత సువార్తిక మిషనరీ, అలాగే విజయ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ (ఎన్జీవో )సంస్థ వారు సంయుక్తంగా సంయుక్తంగా ఒంటేరు వేణుగోపాల రెడ్డిని సన్మానం చేసి నంది అవార్డుతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలిపారు.

## డిప్యూటీ తహశీల్దార్కు పదవి విరమణ వీడ్కోలు

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 31**

తహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తూ బుధవారం పదవి విరమణ చేసిన ఏ ఎం వి వి సుబ్బారావు బుధవారం నాడు పదవి విరమణ చేశారు ఈ సందర్భంగా సుబ్బారావు ను ఇంచార్జ్ తహశిల్దార్ ముస్తాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సుదీర్ఘంగా కాలం రెవెన్యూ శాఖలో పనిచేసిన సబ్బారావు సౌమ్యుడి గా మృదుభాషిగా పనిచేసి జిల్లా ఉన్నతాధికారులు మన్ననలు పొందారు కాకుఉండా కార్యాలయానికి వచ్చిన వారిని మృదువుగా పలకరించి వారి వారి సమస్యలను పరిష్కరించి ప్రజాహృదయాల్లో చోటు పొందారని కార్యాలయంలో సిబ్బందితో అనువుగా వుండి పనిచేయించేవారని సుబ్బారావు సేవలను పలువురు కొనియాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన సేవలు నిరూపమానమన్నారు ఏ చిరుఉద్యోగినైనా చిరునవ్వుతో పలకరించే వారన్నారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ముస్తాక్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జె. వెంకటయ్య, ఎలక్షన్ సీనియర్ సహాయకులు జి. భాస్కర్, మరియు విఆర్వో ల సంఘ జిల్లా అధ్యక్షులు వై. పి. రంగయ్య మరియు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు.



## హెల్మెట్ ధరించండి - ప్రాణాలను రక్షించుకోండి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 31**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, న్యాయవాది పాశం పిచ్చయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని నాజ్ సెంటర్ నందు మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అసంఘటిత భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు ఇక నుండి వాహనం నడిపే వారితో పాటు వారి వెనుక ఉన్న వారు కూడా హెల్మెట్ విధిగా ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిలో అధిక శాతం మంది యువత ఉన్నారని ఇది వారి తల్లిదండ్రులతో పాటు దేశానికి కూడా తీరని నష్టమని ఆయన అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల సేవాధికార సంస్థ,బార్ అసోసియేషన్, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ వాహదారులకు, బైక్ వెనుక కూర్చున్న వారికి ప్రభుత్వ కార్యాలయాల్లో, కళాశాల లోని విద్యార్థులకు,బైక్ రైడర్స్ కు, ఆర్టిసి సిబ్బందికి, గ్రామాలలోని ప్రజలకు, యువతకు నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, ఎస్ ఈ ఐ ఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ రాష్ట్ర ఇంచార్జి రాజేష్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కందుల సమక్షంలో అనిల్ బర్త్ డే వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ జూలై 31**

రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ బర్తడే వేడుకలు బుధవారం నాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో జరిగాయి పొదిలికి చెందిన అనిల్ కుమార్ మార్కాపురం పట్టణంలోని కందుల స్వగృహానికి వెళ్లి, ఆయన సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి ప్రత్యేకంగా బర్తడే కేక్ ను ఏర్పాటు చేసి అనిల్ చేత కట్ చేయించి అభిమానులకు పంచిపెట్టారు అలాగే కందుల స్వయంగా అనిల్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్న అనిల్ కుమార్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కందుల ఆకాంక్షించారు అనిల్ జన్మదిన వేడుకల్లో కందుల తనయుడు, తెలుగుదేశం యువ నాయకులు విగ్నేష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



# శ్రీ సంస్కృతి స్కూల్‌లో పర్యావరణ సంరక్షణ











**కందుకూరు పెన్ పవర్, జూలై 31**

పట్టణంలోని గుర్రంవారి పాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లోని విద్యార్థులు గో గ్రీన్ - సేవ్ లైఫ్ అనే నినాదంతో స్కూల్ దగ్గర నుండి గవర్నమెంట్ హాస్పిటల్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కూడలిలో విద్యార్థులు చేత చెట్లను నరకడం వలన వచ్చే నష్టాలను తెలిపే స్క్రిప్ట్ (నాటకం) వేసి కందుకూరు పట్టణంలోని ప్రజలలో చైతన్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో రాబోయే బావి తరాలవారికి ఇబ్బంది కలగకుండా,చెట్లను నాటి ,వాటి పెరుగుదలకు,దోహద పడాలని అప్పుడే లోకకళ్యాణం సిద్ధిస్తుందని, అనారోగ్యాల బారి నుండి మానవులు రక్షింపబడతారని విద్యార్థులు కు ,మరియు ప్రజలకు తెలియజేశారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి రామకృష్ణ మాట్లాడుతూ చెట్లు జీవన సౌభాగ్యానికి మెట్లు కాబట్టి మనమంతా మొక్కలను పెంచుదాం - మన దేశాన్ని సస్యశ్యామలం చేద్దాం అని విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా అనిల్ జన్మదిన వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ జూలై 31**

పొదిలిలో బుధవారం నాడు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా అనిల్ కుమార్ స్నేహితులు బర్త్‌డే కేక్ ను ఏర్పాటు చేసి, అనిల్ చేత కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి అనిల్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 31**

గిద్దలూరు పట్టణంలోని భూపాల్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన రిలయన్స్ మార్ట్ ను పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన మాతృమూర్తి మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి సతీమణి భాగ్య లక్ష్మమ్మ లు బుధవారం ప్రారంభించారు. రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించేందుకు వచ్చిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డికి భాగ్యలక్ష్మమ్మకు రిలయన్స్ మార్ట్ నిర్వహకులు ఘన స్వాగతం పలుకుతూ ఆయనను సన్మానించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి రిలయన్స్ మార్ట్ ను ప్రవీణ్ కుమార్ రెడ్డి,భాగ్యలక్ష్మమ్మ ప్రారంభించారు.

## డీజీఆర్ ఫర్నిచర్స్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 31**

గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు హైవేలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో పట్టణానికి చెందిన టిడిపి నాయకులు వేములపాటి చంటి నూతనంగా ఏర్పాటు చేసిన డిజి అర్ ఫర్నిచర్స్" ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్స్ ను పరిశీలించి వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ భౌతికకాయానికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు.

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 31**

రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్, సర్పంచ్ సోదరుడు అయిన శిరిగిరి రవి ఒంగోలులో విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి బుధవారం అనుములపల్లె లోని వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## పెన్షన్ దారులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు

### పెన్షన్ల పంపిణీలో పార్టీ నాయకులు భాగస్వామ్యం కావాలి
### ఉదయం నుంచే పెన్షన్లు పంపిణీ చేయాలి
### అధికారులకు, పార్టీ నాయకులకు బాపట్ల ఎమ్మెల్యే పిలుపు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 31 :**

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దన్నగా ప్రతినెల 1వ తేదీన ఇంటి వద్దకు పింఛన్లు అందించేందుకు శ్రీకారం చుట్టారని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ప్రభుత్వ అధికారులు,పార్టీల నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఎటువంటి జాప్యం లేకుండా ఆదేశాలు ఇవ్వటం పార్టీ క్యాడర్ అధికారులు సమన్వయంతో పనిచేయటం పింఛన్ దారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో గురువారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ నగదు పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 6 గంటల నుండే పెన్షన్ లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయకు, సోషల్ మీడియాలో పోస్టు చేయాలని ఆయన పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు.

## రాజశేఖర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసినా పాములపాటి మాధవ ప్రసాద్



**పెన్ పవర్ పామూరు జూలై 31**

విజయవాడ పోలీస్ కమిషనర్ ను రాజశేఖర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసినా మాజీ నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ . అనంతరం పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ను శ్రీ నారాయణ స్వామి శేష వస్త్రాలముతో ఘనంగా సన్మానించి శ్రీ నారాయణస్వామి చిత్రపటాన్ని బహూకరించిన పాములపాటి మాధవ ప్రసాద్ . ఈ సందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి మరియు భైరవకోన విశిష్టత గురించి పోలీస్ కమిషనర్ కు రాజశేఖర్ బాబుకు తెలియజేశారు. కార్తీక మాస సమయంలో శ్రీ నారాయణ స్వామి దేవస్థానం గుడిని మరియు భైరవకోన అమ్మవారిని దర్శించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాటి నరసింహులు , ఎస్వీఎస్ సుబ్బారావు, ఈవో , తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాదరావు సేవలు ప్రశంసనీయం











**కందుకూరు పెన్ పవర్, జూలై 31**

ఉప విద్యాశాఖాధికారిగా ఎంవివి ప్రసాదరావు సేవలు ప్రశంసనీయమని పలువురు ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొనియాడారు. పట్టణంలోని శ్రీ జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో డిప్యూటీ డిఇఓ ప్రసాదరావు ఉద్యోగ విరమణ సన్మాన సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు అంకిత భావంతో పని చేశారని, ఉద్యోగ విరమణ అనంతరం ఆయన శేష జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. గత 33 ఏళ్లుగా విధి నిర్వహణలో ఏలాంటి మచ్చ లేకుండా సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి ఉప విద్యాశాఖాధికారి స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఎంతో పని ఒత్తిడీతో విధులు నిర్వర్తించిన ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. ఆయనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. ప్రధానోపాధ్యాయులు సంఘం నాయకులు మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి తో పాటుగా కందుకూరు డివిజన్ పరిధిలోని 5 మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, కార్యాలయ

# నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి

## సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 31 :**

గంజాయి ఇతర మాదకద్రవ్యాల ను సమూలంగా అరికట్టడానికి ప్లాన్ ఆఫ్ యాక్షన్ సమర్థవంతంగా అమలు పరచాలి. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తాం. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయి. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూది. గంజాయి ఇతర మాదకద్రవ్యాల ను సమూలంగా అరికట్టడానికి సూచించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను సమర్థవంతంగా అమలు పరచాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ గారు బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసినారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్లో నిర్వహించు క్రైమ్ రికార్డ్ లను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిజాంపట్నం హార్బర్ ను పరిశీలించారు. సముద్ర తీర ప్రాంతలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించిండానికి తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలను సమూలంగా కట్టడి చేయడానికి సూచించబడిన ప్లాన్ అఫ్ యాక్షన్ ను సమర్థవంతంగా అమలు



చేయాలన్నారు. నేరాలను నియంత్రించడానికి పగలు, రాత్రి సమయాలలో నిర్వహించే గస్తీ, పెట్రోలింగ్ లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది తరచూ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. తమ సమస్యలను విన్నవించుకోవడానికి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల ఎవరైనా అమర్యాదగా వ్యవహరించిన, కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంబంధిత కేసుల దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెడు నడత కలిగిన వారిపై, గతంలో వివిధ నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. నిజాంపట్నం హార్బర్ వద్ద తగిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పరివేక్షించుకుంటూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కూడళ్లు, కళాశాలలు, పాఠశాలలు, దేవాలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నేరాలను ఛేదించడానికి, వాటిని నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిబ్బంది యొక్క శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. మల్లికార్జున రావు, నిజాంపట్నం ఎస్ఐ జీ.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీ





**పొన్నలూరు పెన్ పవర్ జులై 31**

మండలంలోని కె. అగ్రహారం గ్రామంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీ యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి ఏర్పాటు చేసిన మాగుంట చారిటబుల్ ట్రస్ట్ మరియు సింగర్ కంపెనీ ఆధ్వర్యం లో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలలకు నేడు కుట్టు మెషిన్ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అగ్రహారం సర్పంచ్ శ్రీ షేక్ చిన్న మస్తాన్ ఎంపీటీసీ వంగపాటి రామాంజినేయులు , వైస్ సర్పంచ్ శ్రీమతి భాగ్యలక్ష్మి , డీలర్ శ్రీ రమణయ్య, మాజీ కోఆప్షన్ మెంబెర్ శ్రీ ఖాదర్ బాషా ,ట్రైనర్ - శ్రీమతి షేక్ దవల , టీడీపీ లీడర్ బాలకృష్ణ రెడ్డి , అన్నెం లక్ష్మి రెడ్డి , పల్లపోతు రమేష్ , కిషోర్ మోటుపల్లి పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# సంతమాగులూరు తాసిల్దార్‌గా రవిబాబు





**సంతమాగులూరు, జులై 31, పెన్ పవర్**

సంతమాగులూరు మండల రెవిన్యూ తహసిల్దార్ గా కె రవిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రవిబాబు గుంటూరు జిల్లా దుగ్గిరాల మండల తాసిల్దార్ గా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ తాసిల్దార్ గా పనిచేసిన పి ప్రశాంతి మార్టూరు మండలం తాసిల్దార్ గా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన రవిబాబును మాజీ జెడ్పిటిసి చింత రామారావు, నాయకులు దుద్యాల చినగాలయ్య, వసంత వేణుబాబు, సుబ్రహ్మణ్యం, మంద గోవిందరాజులు అభినందనలు తెలిపారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి పెన్ పవర్ జులై 31**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కృష్ణ కాంత్ ని శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించారు. అనంతరం కావలి నియోజకవర్గం పరిస్థితుల్ని అడిగి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు పరిస్థితిని గురించి క్షుణ్ణంగా ఎమ్మెల్యే వివరించారు.

# 11 మంది మహిళలకు కుని ఆపరేషన్లు

**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 31**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలలో 11 మంది మహిళలకు బుధవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు డాక్టర్ బాలయ్య తెలియచేశారు. చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చిన మహిళలకు ఆపరేషన్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేఖ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో శాకంబరీ దేవి మహోత్సవం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 31**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీ శాకాంబరీ దేవి మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గం 8 లకు విఘ్నేశ్వర పూజ,గం 9 లకు అమ్మవార్లకు అష్టోత్తర శతనామావళితో కుంకుమ పూజ,గం 10 లకు భక్తులకు శాకంబరీ దేవి దర్శనం,గం10.30 లకు మహిళలచే శ్రీ వాసవి అమ్మవారికి శ్రీ లలితా సహస్రనామ పారాయణ జరిపించారు.గం 12లకు అమ్మవారికి హారతి,మంత్రపుష్పం తీర్థప్రసాదాలు వినియోగం జరిగాయి. ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

## డ్రగ్స్ నిషేధం కోసం ప్రభుత్వమే సదస్సులు నిర్వహించాలి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న






**దర్శి, పెన్ పవర్ జులై 31**

సమాజంలో మహిళలపై రోజురోజుకి దాడులు పెరిగిపోయాయని బాలికలపై లైంగిక వేధింపులు వేలుగులోకి వస్తున్నాయని ఈ దాడుల్ని ఈ వేధింపులు ని ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న అన్నారు. ఈ సందర్భంగా దర్శి లోని గర్ల్స్ హైస్కూల్ నందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జి రామన్న మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకి గురవుతున్నారని డ్రగ్స్ ని అరికట్టే విధంగా నిషేధం ఏర్పాటు చేయాలని. రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకొని అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని. దేశంలో నిరుద్యోగుల శాతం ఎక్కువగా ఉందని యువత యువకులు ఖాళీగా ఉండటం వల్లే ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని. రాష్ట్రంలో కేంద్రంలో కొన్ని లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించాలని. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి దొనకొండ నీ పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని. దర్శి లో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులని వెంటనే పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. డ్రగ్స్ పై మరియు మహిళలపై జరుగుతున్న దాడులు పై డివైఎఫ్ఐ సంఘం అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఖాదర్ మస్తాన్. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి పిచ్చయ్య. రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు. డివైఎఫ్ఐ నాయకులు కంట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పని చేసిన అధికారికి ప్రజలు నీరాజనాలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 31**

ప్రజల అవసరాలను గుర్తెరిగి నిబద్ధతతో ప్రభుత్వ కార్యకలాపాలలో నిమగ్నమై పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రజల నుండి నీరాజనాలు అందుతాయని ఎంపీపీ,జడ్పిటిసి లు దావూరి వెంకటలలితా మల్లేశ్వర రావు,తిరువీ దులు ఉదయభాస్కరి బాలాజీలు అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జేబీవీ మల్లికార్జునరావు ఉద్యోగ విరమణ సందర్భంగా భట్టిప్రోలు మార్కెట్ యార్డులో జరిగిన వీడ్కోలు సన్మాన సభకు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ప్రకాశం బాపట్ల జిల్లాలలో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ ఇటు ప్రజలకు, సంబంధిత అధికారులకు,తలలో నాలుకలా వ్యవహరిస్తున్న ఎండిఓ మల్లికార్జున రావు అభినందనీయులన్నారు.మండల ప్రత్యేక అధికారి,బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ ఆయన 62 ఏళ్ల జీవితంలో 42 సంవత్సరాలు ఉద్యోగ వ్యాపకంతో జీవనం సాగించారన్నారు. ఆయన శేషజీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సాగాలని,కుటుంబ సభ్యులతో, మనుమలతో సుఖమయజీవనం గడపాలని ఆకాంక్షించారు.సభలో చెరుకుపల్లి,వేమూరు, కొల్లూరు,రేపల్లె, నిజాంపట్నం,మండల ప్రజా పరిషత్ అధికారులు,రేపల్లె ఈవో పి ఆర్ డి, భట్టిప్రోలు ఈవో పీఆర్డి టి ఊహారాణి తదితరులు ఉద్యోగ విరమణ చేస్తున్న మల్లికార్జునరావు గుణగణాలను కీర్తించారు.ఈ సందర్భంగా ఎండిఓ మల్లికార్జునరావు ఆయన సతీమణి పద్మ కుమారిని పలువురు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవరాజు,భట్టిప్రోలు పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావుతో పాటు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రరావు, ఎంపీటీసీలు దున్న తిరుపతి బాబు, మురుగుడు శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్సలీం,భట్టిప్రోలు గ్రామ ఉపసర్పంచ్ బూ ర్లె రామప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



# భట్టిప్రోలు (ఎఫ్ఎసి) తహసీల్దారుగా శ్రీనివాసరావు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 31**

భట్టిప్రోలు మండల తాహాసిల్దారు గా పూర్తి అదనపు బాధ్యతలతో ఎం శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో రేపల్లె రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసి భట్టిప్రోలు మండల రెవెన్యూ కార్యాలయానికి పూర్తి అదనపు బాధ్యతలతో తహసిల్దారుగా ఈయన బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికలకు ముందు నుండి ఇప్పటివరకు ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన మునిలక్ష్మి బదిలీ కావటంతో ఈ ఖాళీ ఏర్పడింది. తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును కార్యాలయ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్, వీఆర్వోలు, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్లు,తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన మాస్టారుకు ఘనంగా వీడ్కోలు





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 31**

పదవీ విరమణ చేసిన ఎం.పీ.పీ.ఎస్ అడవిరాజుపాలెం ప్రధానోపాధ్యాయులు కె.జాన్ డేవిడ్ ఎం.ఆర్.సీ కి రెండు కుర్చీలు, బీరువాను బుధవారం బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ-2 గోవర్ధన్ మాట్లాడుతూ 33 ఇయర్స్ ఉపాధ్యాయ వృత్తి లో ఉండి బుధవారం రిటైర్ మెంటు సందర్భంగా గుడ్లూరు ఎం.ఆర్.సీ కి రెండు రివాల్వింగ్ చైర్స్ మరియు ఒక బీరువా బహుకరించడం అభినందనీయమన్నారు. వారిని ఎం.ఈ.ఓలు మరియు ఎం.ఆర్.సీ స్టాఫ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఏపీ ఎంఆర్పిఎస్ లక్ష్యం..

**రాష్ట్ర కార్యదర్శి తాడిపత్రి రాజారావు వెల్లడి..**



**ఒంగోలు, పెన్ పవర్ జులై 31**

ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఏపీ ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఏపీ.ఎం.ఆర్పీ.ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడిపత్రి రాజా రావు అన్నారు. ఒంగోలులో బుధవారం నాడు చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు పిలుపుమేరకు రాష్ట్ర కార్యదర్శి తాడిపత్రి రాజారావు మరియు చిరుమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాదిగ మాదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఏపీఎమ్మార్పీఎస్ కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండిచెయ్యకపోవడం ,అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్య ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరీకరణ సాధనకై ఆగస్టు 9న చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దయ్య, టౌన్ ఇంచార్జ్ పౌలు,ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాల అధిరోహించేందుకు

# జ్ఞాన సముపార్జన దోహదం

**విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి.**

**విద్యార్థులలో విద్యాభివృద్ధి పోటీ తత్వం పెంపొందించేందుకు బహుమతులు దోహదం.**

**ఉత్తమ ఫలితాల సాధన తోనే ఉజ్వల భవిష్యత్తు.**

**రాజుపాలెం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ర్యాంకులు సాధించిన టెన్త్ ఇంటర్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు.**

**రాంభూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కేజీబీవీ ప్రిన్సిపాల్ రోజ్ సులోచన.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 31**

విద్యార్థులు విజ్ఞాన సమపార్జన తోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ప్రధానమంత్రి చే విశిష్ట వ్యక్తిగా గుర్తింపు పొంది ఆయన చేతుల మీదుగా ఉత్తమ సమాజ సేవ అవార్డు అందుకున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. గత మార్చిలో నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, సంవత్సరం ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు వీలుగా రాంభూపాల్ రెడ్డి తమ తండ్రి స్వర్గీయ మార్కాపురం చిన్న వెంకటరెడ్డి జ్ఞాపకార్థం జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలు ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. విద్యార్థులలో విద్యాస్ఫూర్తిని నింపి, వారిలో దాగివున్న మేధాశక్తిని, సృజనాత్మకతను వెలికి తీసి వారిని గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా ఇతర విద్యార్థులకు ప్రేరణగా ఉండేందుకు వీలుగా రాంభూపాల్ రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ పలువురితో అభినందనలు పొందుతున్నారు. అందులో భాగంగా కొమరోలు మండలం రాజుపాలెం లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ మంద రోజ్ సులోచన అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ప్రోత్సాహక బహుమతుల ప్రదాత మార్కాపురం రాంభూపాల్ రెడ్డి ,ఎంఈఓ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆ విద్యాలయంలో చదువుతూ గత మార్చిలో నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ర్యాంకులు పొందిన విద్యార్థులకు రాంభూపాల్ రెడ్డి ప్రోత్సాహ బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విద్య పట్ల ఆసక్తి పెంచుకొని ముందుకు సాగాలని, పోటీ పరీక్షలలో రాణిస్తూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు గొప్ప మేధావులుగా అభివృద్ధి చెందేందుకు జ్ఞాన సముపార్జన ఎంతో దోహదపడుతుందని, విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్ధగా అవగాహన చేసుకుంటూ ముందుకు సాగాలని ,తద్వారా విద్యాసంస్థలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మంద రోజ్ సులోచన మాట్లాడుతూ విద్యార్థులలో ప్రేరణ పెంపొందించేందుకు, వారిని మరింత ప్రోత్సహించి ఉజ్వల భవిష్యత్తు వైపు పయనింపజేసేందుకు వీలుగా ప్రోత్సాహక బహుమతులను అందజేసిన మార్కాపురం రాంభూపాల్ రెడ్డి అభినందనీయులు అంటూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాంభూపాల్ రెడ్డి సహృదయానికి, సేవా భావం గల మంచి మనసుకు తమ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లుగా విద్యార్థులు హర్షధ్వనాల మధ్య ఆమె పేర్కొన్నారు. రాంభూపాల్ రెడ్డి లాంటి దాతల సహకారం ఉంటే పేద విద్యార్థులు కూడా గొప్ప విద్యావంతులై భావి భారత పౌరులుగా అభివృద్ధి చెందగలరని ఆమె తెలిపారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయనీలు, అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలకు దారితీస్థాయి

**అడిషనల్ జ్యుడీషియల్మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ బి.మేరీ సారా దానమ్మ**




**గిద్దలూరు పెన్ పవర్ జూలై 31**

గిద్దలూరు లోని సబ్ జైలును గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ బి.మేరీ సారా దానమ్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు అందుతున్న సౌకర్యంలు, ఆహారము, మెడికల్ వసతులు, మంచినీరు తదితర విషయాల గురించి ప్రశ్నించారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు సెషన్స్ కేసుల్లో ఉన్న విచారణ ముద్దాయిలను బెయిల్ కుఅర్జీలు పెట్టుకోవలసినదిగా సలహా ఇచ్చారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలకు దారితీస్తాయని, కావున ఏమైనా సమస్య ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, అంతేగాని ఉద్రేకంలో ఆలోచన లేకుండా నిర్ణయాలు తీసుకోకూడదని హితవు పలికారు. వారు చేసిన తప్పులకు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళన చెందుతారని, కనుక మీరు ప్రవర్తనను మార్చుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ వార్డెన్ పి.రవీంద్రనాథ్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. రవి ప్రకాష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు,జైలు సిబ్బంది మరియు విచారణలో ఉన్న 12 మంది ఖైదీలు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో మురుగు కాల్వల సమస్య పరిష్కారం చేయండి

# అధికారులకు ఆదేశించిన ప్రత్తిపాటి

**జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న మేజర్ డ్రెయిన్ లను ఆధునీకరించి పారిశుద్యాన్ని మెరుగుపరుస్తాం - ప్రత్తిపాటి పుల్లారావు**










**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జులై 3**




పట్టణంలో మురుగు నీరు ప్రధానంగా ప్రవహించే మేజర్ డ్రైయిన్ లు రెండూ జాతీయ రహదారికి ఇరువైపులా సిల్ట్ తో పూడిపోయి మురుగు నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా పోయిందని,ఈ పరిస్థితిని వారంలో పరిష్కరించాలని ప్రత్తిపాటి పుల్లారావు మునిసిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన మేజర్ మురుగు కాల్వలను ఆకస్మికంగా పరిశీలించారు. ఏ ఎం జి ఎదురుగా కుప్పగంజి వాగులోకి ప్రవహించే కాల్వను పరిశీలించారు. అనంతరం సాయి కార్తీక్ సినిమా హాలు ముందు ఓగేరు వాగులోకి ప్రవహించే సీ.మేజర్ మురుగు కాల్వ పూడిపోయిన స్థితి ని పరిశీలించారు. అనంతరం అసిస్ట్ ఎదురుగా ఉన్న మురుగు నీటి కాల్వను పరిశీలించడం జరిగింది.అక్కడ స్థానికులు పాముల సంచారం ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు.అనంతరం గడియార స్తంభం సెంటర్ వద్ద జరుగుతున్న అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అనంతరం చేపల మార్కెట్, మటన్ మార్కెట్ షాపులను సందర్శించి, నిర్మాణం ఆగిపోయిన సదరు ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం గాంధీ పార్కు ను సందర్శించడం జరిగింది.ఈ సంధర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పట్టణ పారిశుద్యానికి ప్రధాన వనరులైన జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రెండు మేజర్ డ్రైయిన్ లలో సిల్ట్ ను తక్షణమే తీయించే విదంగా పనులు మొదలు పెట్టాలని, జాతీయ రహదారుల అధికారి పార్వతీశం తో సమస్య పై ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడగా, వారు మేజర్ డ్రైన్ అంచనాలు తయారు చేసి నేషనల్ హైవే అధికారులకు పంపాలని తెలిపారు. ఆగస్టు 15 వ తారీఖు నుండీ పట్టణంలో 3 అన్నా క్యాంటీన్ లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మటన్ మార్కెట్ నిర్మాణాన్ని ఒక ప్రణాళికా బద్ధంగా పూర్తి చేద్దామని షాపుల యజమానులకు భరోసా ఇచ్చారు.గాంధీ పార్కు ను ఆధునీకరించి , వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని, గ్రీనరీని పెంచాలని అధికారులను ఆదేశించారు.

# ఎక్స్అఫీషియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే









**చీరాల, జూలై 31,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, చీరాల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు, చీరాల పురపాలక సంఘ ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత కౌన్సి ల్ హాల్ లోకి, మున్సిపల్ కమి షనర్, పుర పాలక సంఘ అధి కారులు, సిబ్బంది, ఎమ్మెల్యే కొండయ్య కు సాదర ఆహ్వానం పలికి, మర్యాద పూర్వకంగా, శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, వైస్ చైర్మన్లు జైసన్ బాబు, శిఖా కొల్లి రామ సుబ్బు లు, ఎమ్మెల్యేకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి, ఘనం గా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారు లు, సిబ్బంది, ఎమ్మెల్యే కొండ య్యకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఎజెండా లోని అంశాలపై, జరిగిన చర్చ లలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఆప్షన్ మెంబర్లు, ము న్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పామూరులో ఇంట్లో చోరీ







**పెన్ పవర్ పామూరు జూలై 31**

పామూరు పట్టణంలోని విరువురు రోడ్లో గల ఎం ప్రేమ్ కుమార్ నివాసంలో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో చోరీ జరిగినది . వివరాల్లోకి వెళితే ఎం ప్రేమ్ కుమార్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు భార్య కూతురు జయలక్ష్మి, ప్రియదర్శిని, కనిగిరి వెళ్లారు, ప్రేమ్ కుమార్ స్థానిక 11 గంటలకి ఇంటికి తాళం వేసి తాసిల్దార్ కార్యాలయంకు పనిమీద వెళ్లారు తిరిగి ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చి చూడగా తలుపుల పగలగొట్టిన దృశ్యం చూసి . బీరువా దగ్గరికి వెళ్లగా చూడగా 298 గ్రాములు బంగారం నగదు 35వేల రూపాయలు దొంగతనం జరిగినట్టుగా గ్రహించి వెంటనే వారి సతీమణికి ఫోన్ చేసి చెప్పగా ఆమె వెంటనే కనిగిరి నుండి పామూరు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ రామ్ నాయక్ , ఎస్సై సైదు బాబు సంఘటన స్థలాన్ని తన సిబ్బందితో పరిశీలించారు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సైదుబాబు తెలిపారు.

## పోలేరమ్మఅమ్మవారికి ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

యువ నేత, దేవస్థానకమిటీ అధ్యక్షులు బక్కా శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం

ఎమ్మెల్యే కొండయ్యను ఘనం గాసన్మానించినకమిటీసభ్యులు







**చీరాల, జూలై 31,పెన్ పవర్**

చీరాల మండలం, కొత్తపాలెం గ్రామంలో, పోలేరమ్మ కొలుపుల కార్యక్రమాన్ని, శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థాన కమిటి అ ధ్యక్షులు బక్కా శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో, అత్యంత భక్తి శ్రద్ధ లతో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు హాజరైన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కు, దేవస్థాన కమిటీ అధ్యక్షులు బక్కా శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కొండయ్య అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు. తొలుత కమిటీ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే కొండయ్యను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో యువ నేత బక్కా శివ ప్రసాద్ రెడ్డి, పూల్ల శ్రీనువాసులురెడ్డి, బక్కా ఉర్ల రెడ్డి బక్కా పరుశురామిరెడ్డి, పులుగు సాంబి రెడ్డి, బక్కా రాంబాబు రెడ్డి, నంగు వేంకటేశ్వర్లు రెడ్డి, గ్రామ పెద్దలు, కొత్తపాలెం గ్రామ ప్రజలు, తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహిరంగ చర్చా వేదికకు నా వ్యక్తిగత ఆహ్వానం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 31:**

### - తూనుగుంట్ల సాయిబాబా

మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఈనెల మూడవ తేదీన జరిగే చర్చలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు లోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి కుటుంబ సభ్యులకు సాయిబాబా నమస్కారములు! భట్టిప్రోలు గ్రామ అభివృద్ధికి మరియు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమునకు గత 40 సంవత్సరాలుగా వివిధ అవకాశముల మేరకు,ఎటువంటి స్వార్థపరత్వానికి అవకాశం లేకుండా, నీతి నిజాయితీలతో పనిచేసిన విషయం గ్రామ ప్రజలందరికీ తెలుసు,దానిలో భాగంగా ఈ విషయములన్నియు మీకు కూడా సవివరంగా తెలుసని భావిస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలాగా పనిచేయుచు,పార్టీ కార్యక్రమాలను, ఎన్నికలను ఏ విధముగా నిర్వహించి భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనానికి నా వంతు కృషి చేసిన విషయం మీ అందరికీ తెలుసు నన్నారు.

వేమూరు నియోజకవర్గానికి వైయస్సార్ పార్టీ ఇన్చార్జిగా ఉన్న శ్రీ వరికూటి అశోకబాబు ఇటీవల పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అండదండలతో అవినీతికి కక్కుర్తి పడి, కమిషన్ల కోసం భట్టిప్రోలు మండలంలో కోడిపందాలు,పేకాట శిబిరాలు,ఇసుక అమ్ముకోవడం వంటి దుర్మార్గపు పనులను చేస్తున్నట్లుగా నాపై మరియు తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై పలు విధాల ఆరోపణలు చేసియున్నారు.సదరు ఆరోపణలను తిప్పికొడుతూ సాక్షాదారాలతో బహిరంగ చర్చకు వచ్చి ఆరోపణలను నిరూపించమని సవాలు చేసియున్నానన్నారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి కుటుంబ సభ్యులైన కార్యకర్తలందరికీ సవినయంగా విజ్ఞప్తి చేయునది ఏమనగా ఆగస్టు 3 శనివారం ఉదయం గం.10 లకు భట్టిప్రోలు రథం సెంటర్లో చర్చావేదిక ఏర్పాటు చేయుచున్నాను.ఈ చర్చా వేదికకు భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,జనసేన బిజెపి కూటమి కుటుంబ సభ్యులు శనివారం ఉదయం పార్టీ కార్యాలయం వద్ద తప్పక హాజరు కావలసినదిగా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతముగా కోరుచున్నానని సాయిబాబా తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ వారిని కూడా చర్చవేదికకు పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసి ఉన్నా నని ఆయన పేర్కొన్నారు.

## రామధూత ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

సాధర స్వాగతం పలికిన విద్యార్థులు.







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 31**

మండలంలోని చేవూరు వద్ద ఉన్న దత్తావతారులు రామదూత స్వామి అనాథ పిల్లల ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ మరియు ఆడియో విజువల్ క్లాసులను బుధవారం ప్రారంభించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వేదపారాయణం చేస్తూ ఆత్మీయంగా స్వాగతం విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం పాఠశాలలోని 154 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు కూడా నాటారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్ హనుమంతరావు చౌదరి, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ డాక్టర్ ఎం.వి చలపతిరావు, ఆశ్రమ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రకుమార్, టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ పొట్టేళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ

**విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు దోహదం.**

**విద్యార్థులు తెలుగు భాషా పట్ల మక్కువ పెంచుకోవాలి.**

**బహుమతి ప్రదాత తెలుగు ఉపాధ్యాయిని కొత్తపల్లి సుజాతకు అభినందనలు.**

**ఉన్నత పాఠశాల లప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 31**

కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగ్ల ,బుధవారాల్లో తెలుగు భాషలో నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం గురుస్వామి, బహుమతి ప్రదాత తెలుగు ఉపాధ్యాయురాలు, కొత్తపల్లి సుజాత బహుమతులు అందజేసి అభినందించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకుంటూ తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకోవడంతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వీలుగా ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని విద్యార్థులకు తెలుగు భాషలో క్విజ్ పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందించేందుకు ,వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వీలుగా తెలుగు పండిట్ సుజాత క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు .ఆమె తన సొంత డబ్బుతో బహుమతులు కొని విజేతలకు అందజేయడం ఆమె సహృదయానికి, విద్యార్థులపై ఉన్న ప్రేమానురాగాలకు తెలుగు భాష పై ఉన్న ఆసక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో గల ఉపాధ్యాయులు కూడా తెలుగు పండిట్ కొత్తపల్లి సుజాతను ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# పాలమామిడి గ్రామాన్ని సందర్శించిన ఐటిడిఏ పిఓ

## పాలమామిడి –బచ్చింత రోడ్డు నిర్మాణం వేగవంతంగా పూర్తి చెయ్యండి

## పాడేరు ఐటిడిఏ పి ఓ అభిషేక్ అధికారులకు ఆదేశాలు





**కొయ్యూరు,పెన్ పవర్ జులై 31**

మారుమూల నున్న పాలమామిడి –బచ్చింత శివారు గ్రామాల మధ్య నిర్మాణ దశ లో ఉన్న రోడ్డు ను వేగంగా పూర్తి చేయాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ఆదేశించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీకి చెందిన శివారు "పాలమామిడి –బచ్చింత గ్రామాల మధ్య కేంద్ర ప్రభుత్వాని చెందిన ఆర్టికల్ 275 –ఐ గ్రాంట్ తో నిర్మిస్తున్న నిర్మిస్తున్న రోడ్డు మరియు బ్రిడ్జి పనులను పి ఓ స్వయంగా నడిచి వెళ్లి పరిశీలించారు. ఇక్కడ ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసిన వంతెన (బ్రిడ్జి )ని సందర్శించిన పి ఓ ఇంత వేగంగా నిర్మించిన బ్రిడ్జి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.నిర్మాణ దశ లో ఉన్న రోడ్డు ను వేగవంతం చేయాలని అక్కడే ఉన్న ట్రైబల్ వేల్ఫేర్ ఈ ఈ చాణిక్యరావు, డి ఈ డివిఎం రాజులకు ఆదేశించారు. అనంతరం పాలమామిడి గ్రామాన్ని సందర్శించిన పిఓ గ్రామస్తులతో సమావేశం అయ్యారు. వారి ఆరోగ్యం, యోగ క్షేమాలు, ప్రస్తుతం చేస్తున్న వ్యవసాయ పనులతో పాటు ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఉన్న పాఠశాల ను పి ఓ సందర్శించి ఉపాధ్యాయుడి తో పాఠశాల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల కు 18 మంది పిల్లలు హాజరవుతున్నారని భవనం కోసం ఎదురుచూస్తున్నట్టు తెలపగా ఇక్కడ పాఠశాల తో పాటు టాయిలెట్స్ తో నిర్మించుటకు 24 లక్షలు రూపాయలు మంజూరైనట్టు పి ఓ తెలిపారు. త్వరలోనే నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు పి ఓ ఆదేశించారు. పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని టీచర్ కు తెలిపారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన నర్సీపట్నం బార్ సభ్యులు



**నర్సీపట్నం, పెన్ పవర్ జూలై 31**

ఇటీవల నూతనంగా ఎన్నికైన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్టా ప్రభాకర్, కార్యదర్శి ఆనిమిరెడ్డి శివకృష్ణ కోర్టు సముదాయం లో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నియామకం, కోర్టు రెండవ అంతస్తుకు త్వరితగతిన అనుమతులు, మహిళ న్యాయవాదులకు వసతి వంటి అంశాల పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.కృష్ణ మోహన్, స్థానిక బార్ వైస్ ప్రెసిడెంట్ కోసూరు అప్పలనాయుడు, మాజీ కార్యదర్శి లోకా లోవరాజు, కె.వి రమణ, వి.గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

# హెర్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు








**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 31:**

ద్విచక్ర వాహనాలు నడిపేవారు మరియు వెనుక కూర్చునేవారు తప్పని సరిగా హెల్మెట్లు ను గురించాలని జిల్లా న్యాయాధి పెద సంస్థ కార్యదర్శి శ్రీమతి వెంకట శేషసమ్మ తెరిపారు. మెర్మెట్లో వినియోగంపై అవగాహన సదస్సును జిల్లా న్యాయాధికార సంస్థలో మరియు, పంజాజ్ నేషనల్ బ్బాయ్, ఎల్.టి.సి బ్రాంచీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమన నిబంధనలు విధిగా పాటిం చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పైత బ్యాంకు ఆఫ్ ఇండియా జిల్లా కోర్ట్సు –మిషి మరియు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎల్.ఐ.సి 2, కార్పొరే ట్,సామజిక బాధ్యతతో బాగుగా పేరు ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు సంబంధి త బ్రాంచ్ మేస్జిర్లులకు జిల్లా న్యాయసే వాధికార సంస్థ, కార్యదర్శి అందజేశారు.

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు వేగవంతం...!

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## సచివాలయ సిబ్బందికి ఈఓపిఆర్డి ప్రసాద్ హెచ్చరిక





**కొయ్యూరు పెన్ పవర్ జూలై 31**

మండలంలో నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు వేగవంతం చేయాలని ఈఓపిఆర్డి పంచాయతీ కార్యదర్శులకు,సచివాలయ సిబ్బందికి హెచ్చరించారు. బుధవారం మండలంలోని బంగారంపేట, అంతాడ సచివాలయలను సందర్శించారు అక్కడ జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. ఇందులో భాగంగా బంగారంపేటలో ప్రైమరీ ఎలిమెంటరీ స్కూల్ ను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తతో మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ఎలా అందుతుంది అని ఆరా తీసి తెలుసుకున్నారు. బంగారంపేటలో వాటర్ క్వాలిటీ పై పరిశీలించడం జరిగింది. అలాగే డ్రైనేజీ లను తనిఖీ చేశారు. అనంతరం అంతాడ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి అక్కడ జరుగుతున్న శానిటేషన్ వర్క్ పై పలు సూచనలు సలహాలు సిబ్బందికి అందించారు. డౌనూరు లో పారిశుద్ధ పనులు ముమ్మరం: కాగా మండలంలోని డౌనూరు పంచాయతీ పరిధిలో డౌనూరు, తురబాడ గడ్డలో సానిటేషన్ పనులు చేపట్టారు పంచాయతీ కార్యదర్శి రేష్మ ఆధ్వర్యంలో స్పెషల్ సానిటేషన్ పనులను ఆమె దగ్గర ఉండి చేయించారు. మారుతున్న వాతావరణం దృశ్య అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించారు. డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టి మురికి కాలువల దగ్గర బీజింగ్ ఎద జల్లించారు.

# స్కూల్ విద్యా కమిటీల ఎన్నిక పారదర్శకంగా జరగాలి

## ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఏర్పాటు చేసే స్కూల్ విద్యా కమిటీల ఎన్నికలు బాధ్యతగా, పారదర్శకంగా నిర్వహించే విధంగా ఉండాలని సిపిఎం మండల కార్యదర్శి గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు అధికారులను కోరారు.స్కూల్లో విద్యా కమిటీల ఎన్నికలు జరపాలంటే కనీసం తల్లిదండ్రులు వన్ బై త్రీ శాతం హాజరు అయ్యే విధంగా ఉండాలని ఆ తర్వాతే ఎన్నికల యొక్క ప్రాముఖ్యత తెలియజేసి ఎన్నికలు జరపవలసిన అవసరం ఉందని కానీ ఏజెన్సీలో విద్యా కమిటీ ఎన్నికలు మొక్కుబడిగా జరిపి స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు జరపడం జరుగుతుందని, దీనివల్ల స్కూల్లో జరుగుతున్న నిధులు విధులు స్కూల్లో ఉన్న సమస్యలు పక్కదారి పడుతున్నాయని అన్నారు. అందుకు ఈ సారి విద్యా కమిటీ ఎన్నికలు జరిపినప్పుడు బాధ్యతగా ఎన్నికలు జరపాలని తల్లిదండ్రులు అందరూ ఈ ఎన్నికల్లో పాల్గొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రైతులకు సిల్వర్ మొక్కలు పంపిణి

**చింతపల్లి పెన్ పవర్ జూలై 31**

చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ కోరుకొండ గ్రామం! మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమం కింద ఈ రోజు మూర్తి గారు ఎంపీడీవో సాయి బాబా గారు ఆధ్వర్యంలో కోరుకొండ గ్రామనికి చెందిన 46 కుటుంబాలకు ఒక ఎకరానికి 700 చొప్పున 46 ఎకరాలకు 32,200 సిల్వర్ మొక్కలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతపల్లి జడ్పీటీసీ పోతురాజు, బాలయ్య, చింతపల్లి ఎంపీపీ అనుష దేవి, కూటమి నాయకులు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పూర్ణ చందర్ రావు,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాలకృష్ణ అలాగే వైసిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సమాజంలో అనేక రంగాలలో అభివృద్ధి దూరంగా ఉండి బ్రతుకుతున్న బడుగు బలహీనవర్గాలకు చెందిన ఆదివాసి గిరిజన సామాన్యులకు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మౌలిక సదుపాయాలు కల్పించి, వారి జీవన విధానాన్ని కొనసాగించి, పర్యావరణ పరి రక్షించుకొనే సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మా ప్రియతమ నాయకుడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ప్రతి ఒక్కరికి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు .







# ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా మంచినీటి ట్యాంక్ క్లీనింగ్






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో ఎంపీపీ పాఠశాల వద్ద స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ దగ్గరుండి వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేయించడం జరిగింది. అలాగే పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వనపల రాజేష్, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు...!

## పెదవలస రేంజర్ శివరంజని



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 31**

అటవీ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పెదవలస అటవీ రేంజ్ అధికారిణి శివరంజని తెలిపారు. బుధవారం మండలంలోని కాకరపాడు అటవీ డిపోను సందర్శించారు. అటవీ పరిరక్షణపై సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం రేంజర్ విలేకరులతో మాట్లాడుతూ... ఎవరైనా రిజర్వు ఫారెస్టులో అక్రమంగా చెట్లను నరికినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ రేంజ్ పరిరక్షణ కోసం, కలప అక్రమ రవాణా నియంత్రణకు, స్మగ్లర్లను అదుపు చేసేందుకు అదనపు సిబ్బందిని నియమించి, అటవీ పరిరక్షణకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రంగురాళ్ల తవ్వకాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. రంగురాళ్ల తవ్వకాలపై పక్కా నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులు భూముల్లో ఏమైనా మొక్కలు నాటుకోవాలనుకుంటే వారికి ఫారెస్ట్ అధికారుల నుంచి ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు సెలవు ప్రకటించాలి

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కోరిన లోచల రామకృష్ణ, ముర్ల వెంకటరమణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:**

ఆగస్టు 9వ తారీఖున నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున సెలవు దినం గా ప్రకటించాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచేలా రామకృష్ణ, గిరిజన ఉద్యోగుల సంఘం జీకే వీధి మాజీ మండల అధ్యక్షుడు మరియు సలహాదారులు మురళి వెంకటరమణ మహిళ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు సెలవు దినం గా ప్రకటించాలని, అలాగే జీవో నెంబర్ 3 ని యధావిధిగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ అను పునరుద్ధరించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో అర్హులైన గిరిజనులని ఉద్యోగులుగా నియమించాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వివరించటం జరిగిందని, ఇవన్నీ ముఖ్యమంత్రితో మాట్లాడటం జరిగిందని మంత్రి వివరించారని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మాజీ మండల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ మీడియాకు తెలిపారు.

## ప్రాచీన హస్తకళలను పరిరక్షించుకోవాలి: దేవకి దేవి



**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 31**

మన ప్రాచీన హస్తకళలను పరిరక్షించుకోవా ల్సిన బాధ్యత నేటితరం అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ సభ్యులు కోట దేవకి దేవి అన్నారు,ఆశీల మెట్ట కె.ఏ పాల్ ఫంక్షన్ హాల్లో అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవలే ఏర్పాటుచేసిన డ్వాక్రా ఎగ్జిబిషన్ ను బుధవారం డ్వాక్రా స్టేట్ కమిటీ సభ్యులు సందర్శించారు ఈ సందర్భంగా దేవకి దేవి మాట్లాడుతూ హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. హస్త కళాకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం హస్త కళాకారుల ప్రోత్సాహానికి, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. అనం తరం ఎగ్జిబిషన్ లో ఉన్న పలు స్టాల్స్ ను సందర్శించారు.కార్యక్రమంలో అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ సభ్యులు పాల్గొ న్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి జరిమానా



**అనకాపల్లి, పెన్ పవర్, జూలై31**

మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి రూ.10వేలు చొప్పున రూ.1,30వేలు అనకాపల్లి 13వ ఎం.ఎం.కోర్ట్ జరిమానా విధించారు. అనకాపల్లి, జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 13 మంది పట్టుబడ్డారు. వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో ఈరోజు ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.1,30వేలు జరిమానా విధించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని, లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు.

## హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్యకర్త..

### అమ్మని పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు



**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 31:**

పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 58వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు గొందేశి రాజేష్ రెడ్డి అమ్మ అనారోగ్యంతో సెంటెన్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు పరామర్శించారు.

## పార్కును సందర్శించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ

**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 31**

పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు సూచన మేర 90వ వార్డ్, లక్ష్మీ నగర్ ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సబ్స్టేషన్ పక్కన ఉన్న పార్కును సందర్శించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుసర్ల లో జీవీఎం పబ్లిక్ వర్క్స్ ఏఈ వెంకటలక్ష్మితో కలిసి సిసి డ్రైన్ లను పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.







## పుస్తక రచయితలతో విద్యార్థుల పరిచయం






**గాజువాక:పెన్ పవర్, జూలై 31 :**

ఉక్కునగరం సెక్టర్ లెవెన్ లో గల శ్రిష్టి వరల్డ్ స్కూల్లో పుస్తకం పఠన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటవ తేదీన పాఠశాల ఆవరణ ములో రచయిత తో పరిచయం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో చదవడం, మరియు వ్రాయడం పట్ల శ్రద్ధను, ఆసక్తిని, ప్రేమను, ప్రేరేపించడానికి, మరియు భవిష్యత్తు లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడేందుకు. ముఖ్య అతిథులకు సాదర స్వాగతంతో ప్రారంభమైన ఈ కార్యక్ర మంలో రచయితలు అయిన చార్మిల, మరియు నాగభూషణం ల యొక్క ప్రొఫైల్ ను విద్యార్థులు చదివి వినిపించారు. ప్రముఖ రచయితలు చార్మిల, పి.నాగభూషణం ముఖ్య అతిథి మరియు వక్తలుగా హాజరై రచనల పట్ల తమకున్న శ్రద్ధను, ప్రేరణను, సృజనాత్మకతను, సామాజిక బాధ్యతను వివరిస్తూ, తమ అనుభవాలను విద్యార్థులు అవగాహన చేసుకునేటట్లు మాట్లాడారు. రాధిక మాట్లాడుతూ పుస్తక రచనలలో ఎన్నో మెలుకువలను చెప్పారు.కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థి రచయితలు సిద్ధార్థ్ మరియు కార్తిక రచనల పట్ల తమకున్న ఆలోచనలను వివరించి చెప్పారు. రచయితల అత్యుత్తమ రచన నైపుణ్యానికి ప్రత్యేక ప్రశంసలను సిద్ధార్థ్ మరియు కార్తిక తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వారు అడిగిన ఎన్నో ప్రశ్నలకు, వారి సందేహాలకు చక్కని సమాధానాలు చెబుతూ, వారి సందేహాలను నివృత్తి చేశారు రచయితలు. పరిచయం ద్వారా విద్యార్థులలో చదవడం మరియు సృజనాత్మకంగా వ్రాయడం పట్ల అభిరుచిని పెంపొందించేలా నిర్వహించారని, పాఠశాల ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ కిరణ్ దేవగిరి, క్రియేటివ్ హెడ్ రాధా శ్రీనివాస్, అకడమిక్ హెడ్ రవీంద్ర కుమార్ మహాపాత్రో లను పాఠశాల డైరెక్టర్ పి. సుశీలా రాణి హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్





**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 31 :**

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు, నోడల్ ఏజెన్సీలకు సకాలంలో సరకులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. కలెక్టరేట్ వీసీ హాలులో ఈ మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో బుధవారం ఉదయం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు, వసతి గృహాలకు, మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి పాఠశాలలకు సరఫరా అవుతున్న సరకుల గురించి, ఎండీయూ వాహనాల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న సరకుల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రజా అవసరాలకు, ఇతర ఏజెన్సీ నిర్వాహకులకు నాణ్యమైన సరకులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ సరకులు తప్పుదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా శాఖల పరిధిలో ఉండే సమ స్యలను అధికారులు జేసీ దృష్టికి తీసుకొచ్చా రు. డీఎస్వో సూర్యప్రకాశరావు, డీ.ఎం సివిల్ సప్లైస్ రాజేశ్వరి, ఐ.సీ.డీ.ఎస్.పీడీ జయదేవి, డీఈవో చంద్రకళ, బీ.సీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, హెచ్.ఎం.లు, వివిధ ఏజెన్సీల నిర్వాహ కులు, సీడీపీవోలు, అంగన్వాడీ నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో క్రియాశీలక సభ్యత్వాలు నమోదు

### జనసేన 5వ వార్డు అధ్యక్షులు దేవర శివ కృషి అభినందనీయం

### జనసేన భీమిలి నియోజవర్గ ఇన్ఛార్జి సందీప్ పంచకర్ల



**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 31**

జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడంలో జనసేన 5వ వార్డు అధ్యక్షులు దేవర శివ కృషి అభినందనీయమని జనసేన భీమిలి నియోజవర్గ ఇన్ఛార్జి సందీప్ పంచకర్ల అన్నారు. బుధవారం మారికవలసలో గల రాజీవ్ గృహకల్ప కాలనీలో ఏర్పాటు చేసిననే జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ స్టాల్ వద్ద సందీప్ పాల్గొని సభ్యత్వ నమోదును పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భీమిలి నియోజకవర్గం మొత్తంగా అత్యధికంగా 1230 సభ్యత్వాలు నమోదు చేయించిన ఘనత దేవర శివదని కొనియాడారు. పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పజెప్పినా వార్డు అధ్యక్షుడిగా వార్డులో ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయపరచుకుని తనదైన శైలిలో విజయ వంతంగా పూర్తిచేస్తున్నారని అన్నారు. సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దాని వలన కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ వెయ్యికి పైగా నమోదు చేయడం భీమిలి నియోజకవర్గం మొత్తానికే దేవర శివ ఆదర్శమన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో పార్టీ ఏ బాధ్యత అప్పజెప్పినా ఇదే స్ఫూర్తితో కొనసాగించాలని ఆకాంక్షించారు. వార్డు అధ్యక్షులు దేవర శివ మాట్లాడుతూ ఇన్ఛార్జి సందీప్ నాయకత్వంలో మేమంతా ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నామని, ఆయన ఇచ్చిన భరోసాతో గతంలో కంటే ఇప్పుడు 1230 సభ్యత్వాలు చేసామని, రానున్న రోజుల్లో కూడా సందీప్ ప్రోత్సాహంతో మరిన్ని సభ్యత్వాలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సభ్యత్వాల నమోదు ప్రక్రియకు కృషి చేసిన 5వ వార్డు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆదినారాయణ, సూరిబాబు, ఈశ్వరరావు, శివ, సంతోష్, సన్యాశిరావు, ఎర్రయ్య, రాజు, త్రినాథ్, నారాయణ, గణేష్, జగదీష్, వెంకటేష్, నరేష్, గోపి, శర్మ, చైతన్య, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారి నిత్య అన్నదానానికి..

### విరాళమిచ్చిన శ్రీ కుంచుమాంబ కిరణా వర్తక సంఘం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 31**

శ్రీ వరాహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో బుధవారం శ్రీ కుంచుమాంబ కిరణా వర్తక సంఘం రెల్లి వీధివారు స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు ఒక లక్ష 11 రూపాయలు నగదు రూపంలో పిఆర్ఓ ఆఫీసు నందు గల డోనార్ కౌంటర్ నందు విరాళం ఇచ్చియున్నారు . శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్న ప్రసాద పథకం బాండ్ ను సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు పి ఆర్ ఓ నాయుడు దాతలకు అందజేశారు తరువాత స్వామివారి దర్శనము వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి ఆలయ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీనివాస్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ప్రధానోపాధ్యాయురాలు పదవీ విరమణ..



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 31 :**

జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీ నగర్, ఇ బ్లాక్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కందుల వరలక్ష్మి పదవి విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరలక్ష్మి సేవలను కొనియాడారు. అనంతరం వరలక్ష్మి దంపతులను బెహరా భాస్కరరావు పుష్పగుచ్ఛమిచ్చి సాలువాతో సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, ఐ. ఉమామహేశ్వరరావు, తెలుకుల రమేష్, వైట్ రాజు, ఊటపల్లి గోవిందు, సత్య కళ, తోటి ఉపాధ్యాయులు ఎం. మోహన్ రావు, కే. సుధారాణి, ఎస్ వసంత కుమారి, జి. సత్యవాణి, పి. కనక మహాలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని

### మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

**పెందుర్తి, పెన్ పవర్, జూలై 31**



విజయవాడ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు సుదీర్ఘంగా సుమారు గంటపాటు భేటీ అయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జగన్ పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఎల్లవేళలా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకి అందుబాటులో ఉండాలని చెప్పారు. ఇప్పటి నుండే 2029 సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించే దిశగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

## సివిల్ వివాదాల సత్వర పరిష్కారానికి ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం

### నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 31**







సివిల్ వివాదాల సత్వర పరిష్కారానికై ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం(పి. ఎల్. సి .ఎఫ్) ను ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ప్రిన్సి పల్ ఆఫ్ జస్టిస్ అనుసరిస్తూ ఇరువర్గాలకు సమానత్వం మరియు సమానమైన న్యాయం అందిస్తూ నిష్పక్షపాతంగా మధ్యవర్తిత్వం చేయడం కోసం మరింత బలోపేతం చేయడం జరుగుతుంది. అధిక సంఖ్యలో వృద్ధులు వారి పదవీ విరమణ తరువాత విశాఖ నగరంలో స్థిరపడాలని, అలాగే ఇతర ప్రాంతాల నుండి వృద్ధులు కూడా ఇక్కడకు వచ్చి స్థిర పడడం జరుగుతుంది, వారికి ఏదైనా సివిల్ వివాదం కలిగితే సంబం ధిత పోలీస్ స్టేషను కు వెళ్ళలేక ఇబ్బంది పడేవారి కోసం ప్రత్యేకముగా ఈ ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం (పి.ఎల్.సి.ఎఫ్) ఏర్పాటు చేయబడినది. వృద్ధుల, వయో వృద్ధుల పలు సమస్యలకు అనగా వారి సొంత ఇంట్లో అద్దెకు ఉంటూ ఇల్లు ఖాళీ చేయకపోవడం, అద్దె చెల్లిం చక పోవడం, వారి స్థలాలు కబ్జా కి గురికావడం, వారి నగదు తీసుకొని తిరిగి ఇవ్వక పోవడం, ఇతర సివిల్ వివాదాలలో తగు ప్రాధాన్యం ఇస్తూ వారి సమస్యలను ఇరు వర్గాలతో చర్చలు జరిపి సామరస్యముగా చట్టప్రకారం పరిష్కారం చేయబడుతుంది, ఎవరైనా వృద్ధు లు అనారోగ్య కారణాల వల్ల లేదా ఇతర సమస్యలు కారణముగా నేరుగా రాలేక పోతే , వీడియో కాల్ ద్వారా ఫిర్యాదు తెలిపి, అవసర మైన డాక్యుమెంట్లు అందజేయవలెను. అదేవి ధముగా కోర్టు కేసులు గల సమస్యలు ఇక్కడ పరిష్కరించబడవు, ఏదైనా వివాదం నందు పట్టదగిన నేరం ఉంటే, తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్ నందు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరుగుతుంది. ఎవ్వరి స్వలాభం లేదా స్వార్థం కోసం ఇక్కడ చర్యలు తీసుకొన బడవు కుటుంబ వివాదాలు, పొరుగువారు/ఇతర వ్యక్తులతో వివాదాలు, డబ్బు, ఋణాలు మరియు చిట్స్ వివాదాలు, భూ యజమాని /అద్దెదారు వివాదాలు, న్యూసెన్స్/ఇతర సమస్యలకు సంబంధించిన వివాదాలు పరిష్కారం కోసం (పి.ఎల్.సి.ఎఫ్) పాటుప డతుందని, ముఖ్యముగా ప్రతీ సమస్యనూ ఇరు వర్గాలతో చర్చించి, పారదర్శకంగా , సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు ఇస్తున్నారని. అలా ఇచ్చిన ఫిర్యాదులలో ఎక్కువ శాతం పోలీసులకు పట్టదగని నేరములుగా కలిగిన అంశాముల తో కూడిన ఫిర్యాదులు కూడా ఉన్నాయని అన్నారు. ఈ విధంగా వచ్చే ఫిర్యాదులలో ఎక్కువ శాతం చిన్న చిన్న వివాదములు లేదా తగాదాలతో కూడిన సివిల్ వివాదాలు అయి ఉంటున్నాయని అన్నారు. ఎక్కువ శాతం కేసులు నగదు లేదా ఆస్థి వివాదాలు కేసులే పోలీస్ స్టేషన్ లకు వస్తున్నాయని, ఇలా రిపోర్టు అయ్యే కేసుల నందు పోలీసులు వాటిలో ఉన్న క్రిమినల్ అంశములు బట్టి ఎక్కువ సమయం కేటాయించి దర్యాప్తు చేస్తున్నారని. వీటిలో చాలా శాతం కేసులు కోర్టులో విచారణ జరగకుండానే న్యాయపరిధిలో (కాంపౌండ్) సమ్మేళనం చేయబడుతున్నాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఒక అధికారి, మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఒకరు, మరియు పోలీసు శాఖ నుండి ఒక అధికారితో కూడిన ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం ప్రారంభించాలని జిల్లా అధికారులు నిర్ణయించారు. విశాఖపట్నం నగరంలోని జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్, జివిఎంసి కమిషనర్ గార్లచే నామినేట్ చేయబడిన ప్రభుత్వ అధికారులు ఈ ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం కమిటీ ప్రతీ రోజు అనగా సోమవారం నుండి శనివారంవరకు పోలీస్ బేరక్స్ ప్రాంగణంలో కార్యనిర్వహణలో ఉంటారని. వివాదాలకు సంబందించిన పార్టీలను సిట్టింగ్ రోజులలో సమన్స్ ద్వారా పిలిపించి, కౌన్సిలింగ్ జరిపి, వివాదము పరిష్కారము జరిపి, అనంతరం ఇరు పార్టీలు రాజీ పడినట్లు అయిన అదే రోజున లోక్ అదాలత్/లీగల్ సర్వీసెస్ ఆథారిటీ వారి ఎదుట ఇరు పార్టీలను హాజరు పరిచి చట్టపరమైన సేవల అధారిటీ చట్టం 1987, చివరి అవార్డు అండర్ సెక్షన్ 22 (సి) ప్రకారం అంతిమ ఉత్తర్వులు సంబందిత న్యాయస్థానం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, పైన పేర్కొన్న సివిల్ సమస్యల కోసం ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం సేవలను పొందాలనుకునే పౌరులు సంబంధిత పోలీసు స్టేషన్లను సంప్రదించవచ్చని, ఈ ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం బుధవారం నుండి విశాఖ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.